మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను


'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076





# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శుక్రవారం | 8 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8





రాజ్యాధికారం దిశగా ఏకమవుతోన్న బిసిలు

అన్ని పార్టీల్లో కలకలం రేపుతోన్న బిసిలు

# బిసి నినాదంతో మారుతున్న మంచిర్యాల రాజకీయ ముఖ చిత్రం

మంచిర్యాల, సెప్టెంబర్ 7 ( మనం న్యూస్ ) : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సత్తా చూపేందుకు వెనుకబడిన తరగతులకు చెందని సామాజిక వర్గాలు ఏకమవుతోన్న నేపథ్యంలో మంచిర్యాల నియోజకవర్గ రాజకీయ ముఖ చిత్రం మారిపోయే పరిణామాలు కనిపిస్తున్నాయి. బిసి లకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బిపి మండల్ ఆశయాలను సాధించాలని, సామాజికంగా, ఆర్థికంగా బలపడాలని, సబ్బండ బిసి కులాలు రాజ్యాధికారం విషయంలో ఒకతాటి పైకి రావాలని, ఆర్థికంగా ఎదిగిన బిసిలు రాజకీయాల్లోకి ఎదిగి ఈరంగంలో కూడా రాణించాలని ఇలా పలు ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలతో బిసి లు మంచిర్యాల నియోజకవర్గం లో పోరాటాలకు సిద్దమవుతున్నారు. ఇప్పటికే బైక్ ర్యాలీలు, పాద యాత్రలు, రౌండ్ టేబుల్ సమావేశాలు కూడా నిర్వహించి బిఆర్ఎస్‌తో పాటు ఇతర అన్ని రాజకీయ పార్టీలు బిసిలకే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇక్కడ బిఆర్ఎస్, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు త్రిముఖ పోటీగా తలపడ పోతున్నాయి. ఐతే ఈ దఫా అన్ని పార్టీలు కూడా బిసిలకు టికెట్లు ఇస్తాయని, బిసిలకు ఈసారైన న్యాయం జరుగుతుందని ఈ నియోజక వర్గంలో ఉన్న అన్ని కుల సంఘాలు ఆశిస్తున్నాయి. ఇప్పటికైతే వారి ఆశ బిఆర్ఎస్ పరంగా ఫలించలేదు. ప్రస్తుత సిట్టింగ్





మిగతా 2లో..

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు










# ప్రచార పర్వంలో దూసుకెళ్తున్న కారు

- కౌశిక్ రెడ్డి అభ్యర్థిత్వంతో గులాబీ దళంలో పెరిగిన జోష్
- ప్రకటన వెలువడకముందే మొదలైన పాడి ఎన్నికల సందడి

2 లో



## బిసి నినాదంతో మారుతున్న

# మంచిర్యాల రాజకీయ ముఖ చిత్రం

మొదటి పేజీ తరువాయి..

శాసనసభ్యుడు దివాకర రావునే అభ్యర్థిగా ప్రకటించడంతో బిసి సంఘాలు రగిలిపోతున్నాయి. బిసికి చెందిన ఏ కులం వారికి, ఏ పార్టీ నుంచి టికెట్ వచ్చిన కులాలకు అతీతంగా అభ్యర్థి గెలుపు కోసం పాటు పడాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అసలు విషయం ఏమిటంటే గత ఐదు, ఆరు నెలలుగా ఇక్కడి బిసి సంఘాలు బిసిలకు టికెట్ కోసం పావులు కదుపుతున్నాయి . ఈ నియోజక వర్గంలో కులాల పరంగా చుస్తే పెరిక,మున్నురుకాపు, పద్మశాలి, ముదిరాజ్ ,గౌడ కులాలు వరుసలో వస్తాయి. మిగతా కులాలు ఉన్నా ఈ ఆరు కులాలకు చెందిన ఓటర్లు, వారి కుటుంబ సభ్యుల ఓట్లే కీలకం. ఐతే ఈ మూడు ముఖ్య పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు ఎన్నికల జరిగే సమయంలోగా బిసిలకు టికెట్ ఇచ్చేలా కనిపించకపోవడంతో ఇక ఉద్యమించక తప్పదని, బిసిల తడాఖా ఏంటో చూపించాలని, ఐక్యంగా పోరాటాలు చేస్తూ, టికెట్ కోసం పార్టీలపై తీవ్ర ఒత్తిడి తేక తప్పదని అన్ని బిసి సంఘాలు నిర్ణయం తీసుకున్నాయి. ప్రస్తుత బిఆర్ఎస్ కీలక నేత, మాజీ కేంద్ర మంత్రి, నిర్మల్ మాజీ ఎంఎల్ ఏ (అప్పట్లో టిడిపి పార్టీ నుంచి) సముద్రాల వేణుగోపాల చారి ఈ ప్రాంతంలో ఇటీవల రహస్య రీ -సర్వే చేపట్టడం, బిసిలతో మంతనాలు నిర్వహించడం ట్విస్టగా మారింది. మంచిర్యాల నియోజకవర్గం లో బిసి ల ఒత్తిడితో ట్విస్ట్ లు మొదలయ్యాయి. ముఖ్యంగా అధికార బిఆర్ఎస్ నుంచి బిసి లకే టికెట్ ఇవ్వాలని ఒత్తిడి పెరగడంతో దిగివచ్చింది. రహస్య రీ సర్వే లను చేయిస్తున్నది.ఇటీవల ప్రస్తుత బిఆర్ఎస్ కీలక నేత, ప్రభుత్వ ఇరిగేషన్ డిపార్టుమెంటు చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి ఈ ప్రాంతం లో ఇటీవల రహస్య రీ -సర్వే నిర్వహించారు. నస్పూర్ సింగరేణి గెస్ట్ హౌస్కి పిలిపించుకుని అన్ని వర్గాల నాయకులతో ముఖ్యంగా బిసి నాయకులు , కార్యకర్తలతో మంతనాలు జరిపి నియోజక వర్గ అభ్యర్థి గెలుపు, ఓటములు, బిసి లకే టికెట్ ఇవాలన్న డిమాండు పై విపులంగా అభిప్రాయ సేకరణ చేసారు. ప్రస్తుత అభ్యర్థి గెలుపు అసాధ్యమని, తాము సహకరించమని బిసిలు తెగేసి చెప్పినట్టు ఒక బిసి నాయకుడు తెలిపారు. ఎన్నికలు జరిగే లోపే ప్రస్తుత అభ్యర్థిని మార్చాలిసిందేనని, బిఆర్ఎస్ పార్టీ బిసి అభ్యర్థిగా ఏ కులం వారికి టికెట్ ఇచ్చినా సరే గెలిపిస్తామని లేకుంటే తమ దారి తాము చూసుకుంటామని చెప్పినట్టు తెలిసింది. తాము ఉమ్మడిగా బిసి లనుంచి ఒకరిని బరిలోకి దింపి గెలిపించుకుని తమ సత్తా ఏమిటో చూపిస్తామని పేర్కొన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా ఎవరు నిరాశకు గురి కావద్దని, పార్టీ మారవద్దని, పార్టీలో ఉంటేనే భవిష్యత్తులో ఎన్నో పదవులు వస్తాయని వేణుగోపాలాచారి వారికి నచ్చ చెప్పినట్లు తెలిసింది. అయినా వినని కొందరు ఇటీవల కాంగ్రెస్ లో చేరడం ఇక్కడ కొసమెరుపు. అంతే కాకుండా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి గుర్తింపు సంఘం ముఖ్య నాయకులు కూడా అభ్యర్థిని మార్చాలని కోరినట్లు తెలిసింది. ఐతే మరి రీ-సర్వే చేసిన రిపోర్ట్ ను ఆయన బిసిలకు టికెట్ ఇస్తేనే మంచిర్యాలలో పార్టీ గెలుస్తుందని బిసి లకు అనుకూలంగా ఇస్తారా ? లేక అధిష్టానం నిర్ణయమే ఫైనల్ గా చూస్తారా ? ఎలాంటి నివేదికను వేణుగోపాలాచారి అధిష్టానికి ఇస్తారో రానున్న రోజుల్లో తేలిపోతుంది. ముఖ్యంగా ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రామ్మోహన్ రావు బిసి కోటాలో ఇక్కడ టికెట్ ఆశిస్తున్నారు. పేరుకు రావు ఉన్నా ఈయన బిసి నేత కావడం తో ఆయన



అనుచర వర్గం ఒత్తిడి తెస్తున్నది. ఈయన తెలంగాణా ఉద్యమ సమయంలో కెసిఆర్కు చేదోడు, వాదోడుగా ఉన్నారు. అత్యంత ఆప్తుడు కూడా. 2014 లో కేసిఆర్ పిలిచి మంచిర్యాలలో పోటీ చేయాలని కోరితే అపుడు వద్దన్నారు. అపుడు ప్రభుత్వం రావడంతో ఎఫ్డిసి చైర్మన్ గా పదవిని ఇచ్చారు కెసిఆర్. 2018 ఎన్నికల్లో కెసిఆర్ను టికెట్ కానీ సిట్టింగ్ లకే ఇవ్వడంతో ఈయనకు రాలేదు. కనీసం ఇపుడైన ఇవ్వాలని రామ్మోహన్రావు తాను స్వంతంగా, తన అనుచరుల ద్వారా పట్టు బడుతున్నారు. మరి ఈయన పట్ల ఏమి జరుగుతుందో చూడాలి. ఇదిలాఉంటే ఈయన ఒక్కరే కాదు బిసి లనుంచి ఆశావహులు ఇంకా ఉన్నారు. 2014 ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ సర్వే చేసి సింగరేణి ఉద్యోగి, ఉద్యమ నాయకుడు, పెరిక కులం జిల్లా అధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ కు టికెట్ ఖరారు చేసారు. ఆయన అన్ని సర్దుకుని హైదరాబాద్ కు వెళ్ళే సరికి ఆ సమయం లోనే దివాకర్ రావు కాంగ్రెస్ నుంచి తెరాస లో చేరారు. వెలమ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు కేసిఆర్ పార్టీలోకి చేర్చుకుని టికెట్ ఇచ్చి మంచిర్యాలలో గెలిపించుకున్నారు. ఈసారి ఇక్కడ బిసి గాలి వీస్తుండటం తో తిరిగి పెట్టం లక్ష్మన్ తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈయన స్వతాహాగా సింగరేణి ఉద్యోగి కావడం, సింగరేణి గుర్తింపు సంఘం లో నాయకునిగా ఉండటం ,కార్మికులతో మంచి సంబందాలు ఒకవైపు, పెర్క సంఘం జిల్లా అధ్యక్షునిగా ఉన్న నేపథ్యంలో టికెట్ తనకే లభిస్తోందన్న నమ్మకంతో ఉన్నారు. అదేవిధంగా మున్నూరు కాపు నుంచి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భుమేష్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ తోట శ్రీనివాస్, ఇంకా ఇతర మహేష్ గౌడ్, అత్తి సరోజ, ఆశలత, రమేష్ తదితరులు టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నారు. ఇక భారతీయ జనతా పార్టీ నుంచి వి.రఘునాథ్ రావు ఉన్నా బిసి లనుంచి రమణ, ముకేష్ గౌడ్,రఘునందన్లు తెరపైకి వచ్చారు. పెరిక సామాజికవర్గానికి చెంది నేత దాసరి రాములు పార్టీ సిద్ధాంతాలు నచ్చి బిజెపిలో చేరారు. టికెట్ కూడా ఆశిస్తున్నారు. ఒక వేళ పార్టీ అధ్యక్షునిగా బండి సంజయ్ ఉండి ఉంటే ఈయనకు ఖచ్చితంగా అవకాశం వచ్చేది. ఇపుడు ఆయనకు అవకాశాలు తక్కువే అని చెప్పాలి. ఇక కాంగ్రెస్ నుంచి కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు అభ్యర్థి ఐనప్పటికీ, బిసి నేత డాక్టర్ నీల కంఠేశ్వర్ రావు, ఓసి నేత ప్రతాప్ టికెట్ ఆశిస్తున్నారు.

### ః ఈనెల 11న బిసి రాజ్యాధికార సాధనకై దీక్ష దివాస్ రిలే నిరాహార దీక్ష ః

మంచిర్యాలలో ఈనెల 11వ తేదీన బిసి రాజ్యాధికార సాధనకై దీక్ష దివాస్ రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు మంచిర్యాల బిసి రాజ్యాధికార సాధన సమితి ముఖ్య నాయకుడు, నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్,మున్నురుకాపు కుల సంఘం నాయకుడు తోట శ్రీనివాస్ తెలిపారు. ఈ దీక్షతో అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచుతామని, టికెట్ సాధిస్తామనిఅన్నారు . ఈ దీక్షలో అన్ని వర్గాల నాయకులు, ప్రజలు, కుల సంఘాలు, విద్య, వ్యాపార వేత్తలు, ముఖ్యంగా యువత భారీ సంఖలో పాల్గొనాలని కోరారు.

### ః నియోజకవర్గ తీరుతెన్నులుః

ఈ నియోజవర్గం లో లక్షెట్టిపేట్, మంచిర్యాల,నస్పూర్, హాజీపూర్, దండేపల్లి ,జన్నారం మండలాలు ఉన్నాయి. కోల్ బెల్ట్ గా పిలవబడే నస్పూర్, శ్రీరాంపూర్ ప్రాంతాల్లో సింగరేణి కార్మికులు ఉన్నారు. 2018 ఎన్నికల్లో సింగరేణి కార్మికుల, వారి కుటుంభ సభ్యుల వేలాది ఓట్లే ఒకరకంగా అప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి ఎన్.దివాకర్ రావు గెలుపుకు కారణం అయ్యాయి.కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గెలుపు తథ్యం అని అనుకోగానే సింగరేణి ప్రాంత ఓట్లు దివాకర్ రావుకు ఎక్కువగా పోలై ప్రేమ్ సాగర్ రావు ఓడిపోయారు. దానికి కారణం ఈ నియోజకవర్గం మాజీ ఎంఎల్ ఏ జి.అరవిండ్రెడ్డి. ఆయనకు సింగరేణి ప్రాంతంలో ఓట్ల పరంగా పట్టు ఉండటం తో ఆ ఓట్లు ఆయన ప్రచారం కారణంగా బిఆర్ఎస్కు పడ్డాయి. తెలంగాణా ఉద్యమ కాలం నుంచి బిఆర్ఎస్లో ఉన్న గడ్డం అరవింద రెడ్డి 2009 లో 2010 బై పోల్స్ ఎన్నికల్లో ఎంఎల్ ఏగా గెలిచారు. 2014 లో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్లో చేరిన దివాకర్ రావుకు టికెట్ ఇచ్చి తనకు ఇవ్వకపోవడం తో కాంగ్రేస్ అభ్యర్థిగా అరవింద్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత తిరిగి అధిష్టానం బుజ్జగింపులతో తిరిగి బిఆర్ఎస్లో చేరినా కూడా నామమాత్రంగానే మిగిలి పోయారు. 2018 లో, ఇపుడు కూడా దివాకర్ రావునే బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం తో గడ్డం అరవింద రెడ్డి ఈ సారి కూడా టికెట్ ఆశించి భంగపడ్డాడు. తనకు కాకున్నా ఈసారి బిసి లకు టికెట్ ఇవ్వాలని ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో బిసి నినాదం ఎత్తుకుని తిరుగు బాటు జండా ఎగురవేశారు. ఇక ఈ నియోజకవర్గం ప్రస్తుత మంచిర్యాలతో పటు పాత లక్షెట్టి పేట్ ల పరంగా వివరాల ప్రకారం పోటీ చేసిన బిసిలు ..1952 లో సూరి విశ్వనాథం( సోషలిస్టు పార్టీ అఫ్ ఇండియా), అదే ఏడాది బైపోల్స్ లో ఇదే పార్టీ అభ్యర్థి కోదాటి రాజమల్లు, 1978 లో పెరిక సామాజికవర్గానికి చెందిన చుంచు లక్ష్మయ్యలు ఎంఎల్ ఏ లుగా ఉన్నారు. తర్వాత బిసి లకు టికెట్ ఏ పార్టీ గుర్తింపు ఇయ్యలేదనే చెప్పాలి. ఇక మిగిలిన వారందరు వెలమ సామాజికవర్గానికి చెందిన వారు. 1957,1962,లలో జి వి.పితాంబర్ రావు, 1967,1972 లలోజి.వి.నర్సిం గరావు,1983 లో ఎం.మురళి మనోహర్ రావు, 1985,1989 లలో జివి.సుధాకర్ రావు (మంత్రిగ కూడా పనిచేసారు), 1994 లో గొనె హన్మంత రావు, 1999, 2004, 2014,2018 ఎంఎల్ ఏ గా ఎన్. దివాకర్ రావు ఇపుడు కూడా ఆయనే అభ్యర్థి. 2009,2010 లలో రెడ్డి సామాజిక వర్గం జి.అరవిందరెడ్డి ఎంఎల్ ఏ గా ఉన్నారు. మరి బిసి ల డిమాండ్ల తో బిఆర్ఎస్, బిజెపి ,కాంగ్రెస్ లు దారిలోకి వస్తాయా , ఎలాంటి బుజ్జగింపులు, ఎలాంటి తాయిలాలు ఇస్తాయో , మంచిర్యాల ముఖచిత్రం ఇంకా ఎన్ని చిత్ర, విచిత్రాలతో మలుపులు తిరుగుతుందో చూడాలి మరి.

---

# ప్రచార పర్వంలో దూసుకెళ్తున్న కారు

హుజురాబాద్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల సందడి క్రమక్రమంగా ఊపందుకుంటోంది. ప్రధానంగా బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్రెడ్డి ప్రచారపర్వంలో ముందుకు దూసుకుపోతున్నారు. మిగతా పార్టీలు అభ్యర్థులను ఇంకా ప్రకటించకపోవడం, సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ అభ్యర్థులను ముందస్తుగా ప్రకటించడంతో ఎన్నికల ప్రకటన వెలువడకముందే విస్త ృతంగా ప్రచారం సాగిస్తున్నారు. నియోజకవర్గంలోని గ్రామగ్రామాన పర్యటిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తనకు మద్ధతు తెలుపాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. గత జనవరి 31న జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా హుజురాబాద్లో గులాబీ జెండా ఎగురవేయాలని, కౌషిక్ రెడ్డికి ఘన విజయాన్ని అందించి శాసనసభకు పంపించాలని పిలుపునిచ్చారు. ఆ సమయం నుంచే కౌషిక్రెడ్డి నియోజకవర్గంలో కారు స్పీడును మరింత పెంచారు. గత ఉప ఎన్నికలు ముగిసిన అనంతరం నుంచే నిత్యం ప్రజల్లో ఉంటోన్న కౌషిక్ రెడ్డి వారితో మమేకమవుతూ అన్ని వర్గాల ప్రజల మద్ధతు కూడగట్టుకునే ప్రయత్నాలు సాగిస్తున్నారు. తాజాగా పార్టీ అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఎన్నికల ప్రచారంలో మరో అడుగు ముందుకేసి, అన్ని పార్టీల అభ్యర్థుల కంటే ముందుగా ప్రచార సరళిని ప్రారంభించారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూనే మరో వైపు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మలిదశ ఉద్యమానికి ఊపిరిలూదిన గడ్డగా హుజురాబాద్కు పెట్టింది పేరు. తెలంగాణ ఉద్యమం నాటి నుండి ఏ ఎన్నిక జరిగిన హుజరాబాద్ నియోజకవర్గం గులాబీ పార్టీకి కంచుకోటగా నిలిచింది. ఇక్కడి ప్రజలు కూడా గులాబీ పార్టీని ఆదరించి ప్రతి ఎన్నికల్లో అఖండ మెజారిటీని కట్టబెట్టారు. అయితే నాటి ఉద్యమ నాయకుడైన ఈటెల రాజేందర్ గులాబీ పార్టీ నుండి బయటికి రావడంతో 2021లో జరిగిన ఉప ఎన్నికల్లో ఈ స్థానం నుంచి బిజెపి నుంచి బరిలోకి దిగిన ఈటల విజయం సాధించారు. దీంతో స్థానిక బిఆర్ఎస్ శ్రేణులతో పాటు గులాబీ అధినాయకత్వం కూడా ఒకింత నైరాశ్యానికి గురైంది.



ఎలాగైనా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో గులాబీ జెండా ఎగరవేసి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలన్న కృతనిశ్చయంతో పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్తతో మమేకమవుతోన్న కౌషిక్రెడ్డి తన ప్రచార సరళిని సాగిస్తున్నారు. గత ఉప ఎన్నికల సందర్భంగా పార్టీకి దూరమైన పార్టీ శ్రేణులను తిరిగి కారెక్కించే యత్నాలు సాగిస్తున్నారు.

## భారీ వర్ష సూచన నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్)ః ఉత్తర, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, వాయువ్య ప్రాంతంలో ప్రత్యేకంగా తూర్పు ఆదిలాబాద్ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ప్రజల సంరక్షణ కొరకు అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతుందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల రక్షణ కొరకు అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, చెట్ల సమీపంలో ఉండకూడదని, వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లరాదని తెలిపారు. ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని, వరద పరిస్థితులలో లోతట్టు ప్రాంతాల ప్రజల రక్షణ కొరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్



భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు, అత్యవసర సేవలు, పునరావాస కేంద్రాల వివరాల కొరకు ప్రజలు 63046 86505 నంబరులో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



చిగురుమామిడి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్)ః శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన వేడుకలను గురువారం చిగురుమామిడి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంతో పాటు నవాబుపేట, రేకొండ, చిన్న ముల్కనూర్, రామంచ తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు శేషం సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు శ్రీకృష్ణునికి పంచామృతాభిషేకం, పుష్పార్చన, నూతన వస్త్రాలంకరణతో పాటు ప్రత్యేక పూజలు



నిర్వహించి, శ్రీకృష్ణుని ఉయ్యాలలో వేంచేసి జోల పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె సంపత్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, దేవాలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, ఆలయ ధర్మకర్తలు బొల్లబత్తిని మహేష్, తాళ్లపల్లి కిరణ్, బొల్లం వెంకటలక్ష్మి, శ్రీమూర్తి శ్రీనివాస్, గుండెకారి మాధవ్, మంథని మహేందర్, ఉపసర్పంచ్ జంగా శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, అశోక్, సత్యనారాయణ, ఆంజనేయులు, శివకుమార్, మధు, ఆంజనేయులు, నిజాం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఆహారంతో ఆరోగ్యం క్షేమం

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 7, (మనం న్యూస్) వేములవాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ఫుడ్ స్టోర్ ని గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో కృత్రిమ విధానాలతో ఆహార పదార్థాలు తయారు చేయడంతో ప్రజలు అనారోగ్యం బారినపడుతున్నారని అన్నారు.ఆరోగ్యానికి మేలు చేసే ఆర్గానిక్ ఫుడ్ ప్రొడక్ట్స్ ని వేములవాడ ప్రాంత ప్రజలకు పరిచయం చేయాలని ఒక మంచి ప్రయత్నం చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. గజిబిజి జీవితంలో ఆరోగ్యం పైన శ్రద్ధ లేకుండా పోతుందని, జంక్ ఫుడ్ లాంటివి కాకుండా ఆరోగ్యకరమైన ఆహారం ఔషధంతో సమానమని అన్నారు.వేములవాడ ప్రాంత ప్రజలంతా దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, కనికరపు రాకేష్, ఎర్ర శ్రవణ్, షాప్ నిర్వాహకులు చారి, సాగర్ తదితరులు ఉన్నారు.



## రాజన్న కోడెలు గోశాలకు అప్పగింత




వేములవాడ టౌన్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన అధికారులు తిప్పాపురం గోశాల నుండి 20 కోడెలను సంరక్షణ నిమిత్తం వరంగల్ జిల్లా మహబూబాబాద్ శ్రీ మంజునాథ గోశాల సేవా సంఘ నిర్వాహకులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ జి.నరసింహమూర్తి, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్, రికార్డ్ అసిస్టెంట్ శంకర్ పాల్గొన్నారు.

### ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని

## కాపాడిన లేక్ పోలీసులు

### సిపి సుబ్బారాయుడు




కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 7 (మనం న్యూస్)ః స్థానిక మారుతీనగర్ కి చెందిన మహమ్మద్ అయూబ్ ఖాన్ (50) కుటుంబ కలహాల కారణంగా విసుగు చెంది గురువారం దిగువ మానేరు జలాశయంలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీన్ని గమనించిన గస్తీలో ఉన్న లేక్ అవుట్ పోస్ట్ ఆర్.ఎస్ ఎ.సురేష్, కానిస్టేబుల్ మహమ్మద్ గౌస్‌లు అతన్ని కాపాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి అతన్ని వారికి అప్పగించారు. విధుల్లో అప్రమత్తంగా ఉండి చాకచక్యంగా వ్యవహరించి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన లేక్ అవుట్ పోస్ట్ ఆర్ఎస్ఐ ఎ.సురేష్, కానిస్టేబుల్ మహమ్మద్ గౌస్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల దీక్షకు రఘునాథ్ మద్దతు



మంచిర్యాల, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యా శాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు స్థానిక ఐబి చౌరస్తాలో చేపట్టిన దీక్షా శిబిరాన్ని గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్క కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం కాకపోవడం శోచనీయమని విమర్శించారు.

# నల్ల బంగారం సూర్యునికి అరుదైన గౌరవం



మంచిర్యాల, సెప్టెంబర్ 7 ( మనం న్యూస్ ) : నల్లబంగారంగా పిలవబడే సింగరేణి లో ఫిట్టర్‌గా పనిచేసిన నల్ల బంగారం సూర్యుడు జయరాజ్ కు అరుదైన గౌరవం దక్కింది. పద్మ విభూషణ్ ప్రజాకవి కాళోజీ నారాయణ రావు పేరు మీద తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరంప్రకటించే ప్రతిష్టాత్మకమైన ‘‘కాళోజీ నారాయణ రావు అవార్డు’’ 2023 సంవత్సరానికి గాను ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్ కు దక్కింది. సాహిత్య సాంస్కృతిక రంగాల్లో చేసిన కృషిని గుర్తిస్తూ ప్రతి యేటా అందించే కాళోజీ అవార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫారసుల మేరకు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కవి జయరాజ్‌ను ఎంపిక చేసారు. జయరాజ్‌కు అవార్డు రావడం పట్ల సింగరేణి కార్మికలోకంతో పాటు పలువురు అభినందనలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 9వ తేదీన కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే అధికారిక కార్యక్రమంలో కవి జయరాజ్‌కు కాళోజీ’ అవార్డును అందించనున్నారు. అవార్డు ద్వారా లక్షా ఒక వేయి 116 రూపాయల నగదు రివార్డును, జ్ఞాపికలను అందించి సత్కరించనున్నారు. జయరాజ్ సింగరేణి కంపెనీలో ఫిట్టర్‌గా విధులు నిర్వహించారు. సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడే క్రమంలో లాఠీ దెబ్బలు తిన్నారు. అయినా పోరాట బాటను వీడలేదు. ఎన్నోసార్లు జైలు గడపతొక్కారు, జైలుకు వెళ్లి అక్కడ కూడా ఖైదీల సమస్యలపై పోరాటం చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నెలరోజుల సమ్మె సింగరేణి చరిత్రలోనే కొత్త అధ్యాయానికి తెరలేపింది. ప్రభుత్వం సామ, భేద, ధాన, దండోపాయలను ప్రయోగించినా, ఆఖరుకు ఇద్దరు అప్పటి ముఖ్యమంత్రులు ప్రలోభ పెట్టినా అయినా జయరాజ్ తన పంథా వీడలేదు, పోరాటాలు ఆపలేదు. నేటి మహబూబాబాద్ జిల్లా కు చెందిన జయరాజ్ చిన్నప్పటి నుంచే ఎన్నో కష్టాలను అనుభవించారు.కవిగా పేరు తెచ్చుకున్నారు. పేద దళిత కుటుంబానికి చెందిన జయరాజ్ వివక్షత లేని సమ సమాజం కోసం తన సాహిత్యాన్ని సృజించారు. బుద్ధుని బోధనలకు ప్రభావితమై అంబేద్కర్ రచనలతో స్పూర్తి పొందారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పల్లె పల్లెనా తిరుగుతూ తన ఆట పాట గానం ద్వారా ప్రజల్లో తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ భావజాలాన్ని రగిలించిన ప్రజాకవిగా జయరా ప్రకృతి గొప్పతనాన్ని వర్ణిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం పలు పాటలు రాసారు . మనిషికీ ప్రకృతికీ ఉన్న అవినాభావ సంబంధాన్ని తన సాహిత్యం ద్వారా ఉన్నతంగా విశ్లేషించారు. పల్లెపాటలను గొప్పగా రాసారు. తన స్నేహితుడు చేరాల చనిపోయినపుడు నిన్నెట్లా మరిచిపోదును చేరాల..’ అన్న పాట ఆయన కలం నుంచి తొలి పల్లవి. కాచినపల్లి ఎన్‌కౌంటర్ పై రాసిన పాట ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలించింది. ఈ పాట విన్న తల్లికైనా, ఏ చెల్లి కైనా కన్నీళ్లు వస్తాయి. ఎక్కడ ఉన్నారో అన్నలు, యాడా ఉన్నారో, నింగిలోన తొంగి చూసే చుక్కలైనారో అని. ఈ పాటనే అందరికి పరిచయం చేసింది జయరాజును. జయరాజు రాసిన మరో పాట వానమ్మ వానమ్మ ఒక్కసారి వచ్చిపోవే వానమ్మ ఈ పాట కరువుతో అల్లాడే ప్రతి పల్లె రైతు కళ్ళలో, పని,పాటల్లోను పలికింది వంద మాటల కంటే ఒక పాట చాలా గొప్పదన్న జయరాజ్, పాటలతో జనం నాడి పట్టుకొన్నాడు. దశాబ్దాలు గడిచిన వన్నెతరగని పాటలు రాసిండు. అనేక ఉద్యమాలకు సాంస్కృతిక సైనికుడై పనిచేసిండు. జయరాజు రాసిన పాటలు అక్షర దీపాలైనయి అనే దాంట్లో అతిశయోక్తి కాదు.ఇక వెండి తెరగా పిలవబడే సినిమా లకు కూడా పాటలు రాసారు . అడవిలో అన్న సినిమాకు హైలెట్‌గా నిలిచిన వందనాలమ్మ పాట, మాస్ సినిమాగా మైలురాయిగా నిలిచిన దండోరా సినిమాలో కొండల్లో కోయిల పాటలు పాడాలి అనే పాట కూడా ఆణిముత్య గీతంగా నిలిచాయి. ఎన్నో అవార్డులు, పురస్కారాలు పొందిన జయరాజ్ కు మరోసారి సింగరేణి కార్మికలోకం శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



శంకరపట్నం,సెప్టెంబర్ 07( మనం న్యూస్): శ్రీకృష్ణాష్టమి సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో ఆదర్శ యూత్ వేడుకలలో ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు, ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కేశవపట్నం ఎంపీటీసీ ఏనుగుల అనిల్ ఆదర్శ యూత్ అధ్యక్షులు బోంగొని అభిలాష్, వార్డ్ మెంబర్ పురేడ్ల ప్రశాంత్ యువకులు మని సాయి, అరవింద్, శ్రీధర్, అఖిల్, అక్షయ్ రాకేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి



వేములవాడ టౌన్, సెప్టెంబర్ 7, (మనం న్యూస్): వేములవాడ పట్టణంలో గురువారం జరిగిన పలువురి ఆత్మీయుల వివాహ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి- రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ జీవితం నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని దీవెనలు అందజేశారు. వారి వెంట నాయకులు, తదితరులు ఉన్నారు.

## మానకొండూర్ నియోజకవర్గ బిజెపి టికెట్ కోసం

## గడ్డం నాగరాజు దరఖాస్తు



మానకొండూరు, సెప్టెంబర్ 7 (మనం న్యూస్)ః మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి టికెట్ కోసం ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు గురువారం దరఖాస్తు సమర్పించారు. అనంతరం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల బిజెపి అధ్యక్షులు ధోనే అశోక్, ఇల్లంతకుంట మండలం అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్, బిజెపి సీనియర్ నాయకులు మేకల మల్లేశం, తాళ్లపల్లి కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల పిల్లలకు ఉపకారవేతనాల పంపిణీ

### పశుగ్రాసం పెంచుతోన్న రైతులకు నగదు అందజేత



చిగురుమామిడి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో 35 మంది పాల ఉత్పత్తిదారుల పిల్లలకు ఉపకార వేతనాలతో పాటు పది మంది రైతులకు బహువార్షిక పశుగ్రాస పారితోషికాన్ని గురవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మిల్క్ ఛిల్లింగ్ సెంటర్ మేనేజర్ చింతపుల నాగయ్య మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు నిరంతరం పనిచేస్తున్నారని చెప్పారు. 35మంది పిల్లలకు ఒక్కొక్కరికి 8వందల చొప్పున 28వేల రూపాయల నగదును అందజేసినట్లు చెప్పారు. పశుగ్రాసం పెంచుకున్న 10మంది రైతులకు నగదును పంపించేశామన్నారు. కరీంనగర్ డెయిరీని ఆదరిస్తున్న పాల ఉత్పత్తిదారులకు మరిన్ని సంక్షేమ పథకాలు భవిష్యత్తులో అమలు చేస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి రెడ్డి, పాలకేంద్రం అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,సూపర్ వైజర్ అప్పాల మల్లయ్య,డైరెక్టర్లు గందే రాజు,గొట్టిపర్తి సహదేవ్,కాశబోయిన రమేష్,బొమ్మగాని క్రిష్ణ, శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్, పిట్టల తిరుపతి,బట్టు మల్లయ్య,నునుగొప్పుల శారద,సంస్థ కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్,వెంకటేష్, గంగరాజు,రాజుకుమార్ ,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బూతు బిగ్‌బాస్‌షోను నిషేధించాలి



వీణవంక-సెప్టెంబర్07 (మనంన్యూస్): భారతీయ సనాతన సంస్కృతిని హేళన చేస్తూ చదువుకుంటున్న విద్యార్థుల మనస్సులను కలుషితం చేస్తూ బూతులను ప్రేరేపిస్తూ ప్రసారమవుతున్న బిగ్‌బాస్‌షోను నిషేధించాలని సామాజిక కార్యకర్త మహమ్మద్ ఖాజా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలకేంద్రంలో మాట్లాడుతూ యువతులకు ఏ మాత్రం విలువ ఇవ్వకుండా హేళన చేస్తూ వారి పట్ల చులకనగా వ్యవహరించడమే కాకుం డా పశుసంస్కృతిని ప్రేరేపించేవిధంగా చాలా ఇబ్బందికరమైన సన్నివేశాలు ప్రసారమవు తున్నాయని, ఈ షో ద్వారా సామాజానికి ఎలాంటి మంచి సందేశం అందడంలేదని,గత 2 దశాబ్దాల క్రితం ఇలాగే సమాజాన్ని భ్రష్టు పట్టించిన చంద్రకాంత,తమస్ లాంటి ధారావాహికలను అప్పటి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ప్రజల విజ్ఞప్తి మేరకు నిషేధించారని అలాగే బిగ్‌బాస్‌షోను నిషేధించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

## టిఎన్జీవో నాయకులను కలిసిన

## ఔట్‌సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు



కరీంనగర్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్)ః ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర టిఎన్జీవో జనరల్ సెక్రెటరీ జగదీశ్వర్ , కరీంనగర్ టిఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిలను గురువారం కలిసి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని వినతిపత్రం సమర్పించారు. తమను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా కన్వర్షన్ చేసి అందులో నాలుగు సంవత్సరాల పూర్తి చేసుకున్న వారిని రెగ్యులర్ చేయాలని, ఇన్ని రోజులు పనిచేసిన కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్, శ్రీనివాస్ రెడ్డిలు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగెం లక్ష్మన్ రావు, రాగి శ్రీనివాస్, గంగారపు రమేష్ పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర బిజెపికి వణుకు పుట్టించింది

## డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర బిజెపికి వణుకు పుట్టించి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారిందని డిసిసి అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర మొదటి వార్షికోత్సవం సందర్భంగా టిపిసిసి పిలుపుమేరకు సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్ క్లబ్ నుండి నేతన్న చౌక్ వరకు చేపట్టిన పాదయాత్రలో రాష్ట్ర ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఉమేష్ రావు, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జ్, కేకే మహేందర్ రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ చారిత్రాత్మకమైన భారత్ జోడో యాత్రను బిజెపి పాలనకు వ్యతిరేకంగా చేపట్టారని, ఇది దేశంలోని ఏ రాజకీయ నాయకులు చేయని సుదీర్ఘమైన పాదయాత్ర అని కొనియాడారు.

రెండు కేంద్రపాలిత ప్రాంతాలను కలుపుకొని,12 రాష్ట్రాలు, 75 జిల్లాలు, 76 లోక్‌సభ నియోజకవర్గాలను కలుపుతూ 136 రోజులు 4వేల81 కిలోమీటర్లు చేసిన పాదయాత్ర దేశ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. ఐక్యతతో మతం, సంఘం, జాతి లాంటి వాటికి అతీతంగా ప్రతి భారతీయుడిని ఏకం చేయాలన్న అచంచలమైన స్ఫూర్తితో సాగిన యాత్రకు ప్రజలు ఆకర్షితులయ్యారన్నారు. ఆలోచనాత్మక యాత్ర దేశ రాజకీయాల గమనాన్ని మార్చివేసిందని, ముఖ్యంగా, కర్ణాటక ఎన్నికల ఫలితాలు, యాత్ర తర్వాత కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలనే ప్రజల సమిష్టి కోరిక బలంగా పెరిగిందన్నారు. ఇదే తరహాలో ప్రతి రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, ఓటమి భయంతో బిజెపి ప్రభుత్వం జెమిలి ఎన్నికలకు కుట్ర పన్నుతోందన్నారు. దేశ వ్యాప్తంగా ఈ యాత్ర దేశంలోని ప్రధాన సమస్యలను, ధరల పెరుగుదల, నిరుద్యోగం, కుటిల వాదం, విభజన రాజకీయాలు, చైనా దురాక్రమణతో జాతీయ భద్రతకు భయంకరమైన ముప్పు వంటి వాటిని ప్రస్తావించిందన్నారు. ఎన్డీఏ కూటమి బిజెపి పార్టీని గద్దె దించడానికి ఇండియా నామకరణతో ముందుకు వెళుతున్న క్రమంలో ఇండియా పేరును భారత్ గా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధివిధానాలను ప్రజలందరూ గమనించి కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కందుగులలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



హుజురాబాద్ రూరల్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): హుజురాబాద్ మండలం కందుగుల గ్రామ బొడ్రాయి వద్ద ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు తలకొక్కుల శ్రావణ్, ఉపాధ్యక్షులు కుసుమ శ్రీకాంత్, కోశాధికారి బెల్లంపల్లి గణపతిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులకు ఘన సన్మానం



తిమ్మాపూర్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): ఇటీవల ఎంబిబిఎస్ సీట్లు సాధించిన కమేరా వినయ్, కొంగాల సాయి కిరణ్, ఖాత అభిలాష్‌లను ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ మండలానికి చెందిన బహుజన బిడ్డలు ఎంబిబిఎస్ సీటు సాధించడం గర్వకారణమని, నిరుపేద కుటుంబంలో పుట్టి, ఉన్నత విద్య లక్ష్యంగా కష్టపడి చదివి ఎంబిబిఎస్ సీటు పొందడం అభినందనీయమన్నారు. చదువుకు పేదరికం ఏ మాత్రం అడ్డు కాదని నిరూపిస్తూ మన ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఇంకా గొప్ప గొప్ప చదువులు చదువుకొని భవిష్యత్తులో మంచి డాక్టర్ గా స్థిరపడి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాన్ని విద్యార్థులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంత దుపుల సంపత్, మండల అధ్యక్షులు పారునంది జలపతి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి కోయడ మురళి, నియోజవర్గ అధ్యక్షులు గంగిపెల్లి సంపత్, గౌరవ అధ్యక్షులు బొర్రా రవన్న, డీలర్ రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు తాళ్లపల్లి నందకిషోర్,గూడ తిరుపతి, రొడ్డ రమేష్,కార్యదర్శి తటిపెల్లి సంపత్, సంయుక్త కార్యదర్శి అనంపల్లి అశోక్,కోశాధికారి గాజా సాగర్,కార్యవర్గ సభ్యులు సముద్రాల మల్లేష్, గోదారి కనుకయ్య, ఎలకపల్లి లక్ష్మణ్, సంఘ నాయకులు ఎలకపెల్లి పరశురాములు,మేకల సునీల్, కమేరా సంపత్,ఎలగందుల సతీష్,ఉప్పులేటి శంకర్,నక్క నర్సయ్య,బొర్రా అజిత్, పాల్గొన్నారు.




# కార్మికుల శ్రమను దోచుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయి

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్

నస్పూర్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): కార్మికుల శ్రమను దోచుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయని ఎస్సీకెఎస్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే5 మైన్, కృష్ణాకాలని సివిక్, ఎస్ఆర్పి ఓసిలో కాంట్రాక్ట్ కార్మికులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు రెండోసారి కూడా అధికారంలోకి వచ్చినా కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని, కార్మికుల శ్రమను దోచుకోవడంలో దొందు దొందుగానే పోటీపడుతున్నాయన్నారు. కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి కనీస వేతనాల జీవోలను ఇవ్వాల్సి ఉన్న 10సంవత్సరాల నుంచి కనీస వేతనాల జీవోలను విడుదల చేయకుండా కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. కార్మికులకు వేతనాలు సరిపోక కుటుంబాలను పోషించుకోలేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, కార్మికుల ఓట్లతో గెలిచి ఇప్పుడు ఆ కార్మికులను విస్మరించడమంటే ఆ కార్మికుల, వారి కుటుంబాల ఓట్లకు పాలకులు దూరమైనట్లేనని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలు 2022లో ముగిసిన ఇప్పటి వరకు కొత్త జీవో విడుదల చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 2021 జూన్ లో జీవో నెం 22ను విడుదల చేసిన నేటి వరకు గెజిట్ చేయకుండా కాలయాపన చేస్తుంది. కార్మికులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి జీవోల ప్రకారమే వేతనాలు పొందే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు కార్మికుల వేతనాలు పెంచకుంటే రాబోయే ఎన్నికల్లో కార్మికులు, వారి కుటుంబాల ఓట్లకు వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు మహేందర్, సంపత్, నరేష్, అంకుస్, రమేష్, అరిఫ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య హైస్కూల్లో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): నస్పూర్ లోని ఆదిత్య ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరిస్తూ, ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గోపతి సత్తయ్య, ప్రధానోపాధ్యాయులు అప్పని తిరుపతి, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల పోషకుల పాల్గొన్నారు.

# జయరాజుకు సింగరేణి అధికారుల ఘన సన్మానం



మంచిర్యాల, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): ప్రతిష్టాత్మకమైన ''కాళోజీ నారాయణ రావు అవార్డు'' ను పొందిన ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్ ను సింగరేణి అధికారులు ఘనంగా సన్మానించారు. గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో సింగరేణి ఉన్నతాధికారులు బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. జయరాజ్ ప్రస్తుతం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ డైరెక్టర్ ఎన్.బలరాం, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకట రెడ్డి, జనరల్ మేనేజర్ సురేష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ భాస్కర్, పిఆర్ఓ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జెపిస్సార్



చిగురుమామిడి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గురువారం జరిగిన అఖిల అనిల్ వివాహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి వెంకటేష్, మామిడి రమేష్, మామిడి వెంకటస్వామి, మామిడి లక్ష్మణ్, కంది శంకర్, పాల్గొన్నారు.

# విద్యార్థినులను అభినందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



వెల్గటూర్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాష్ట్ర క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థినులను తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం అభినందించారు. ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన బైకనీ కావ్య శ్రీ హకీంపేటలోని క్రీడా పాఠశాలకు, మామిడిపెల్లి తిరుపతి కూతురు సాహిత కరీంనగర్ లోని క్రీడా పాఠశాలలో ఐదవ తరగతి లో ఎంపిక కావడంతో ఇద్దరు విద్యార్థులను మంత్రి క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, కోచ్ బైకాని కొమురయ్య, సీనియర్ క్రీడాకారులు ఏలేటి కృష్ణారెడ్డి, మారపెల్లి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బైకని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్ పార్క్ పనులను త్వరగా పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ రాహుల్

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన చిల్డ్రన్ పార్కుల పనులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి.రాహుల్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని రాముని చెరువు, సాయి కుంట చెరువు, రాంనగర్ ప్రాంతాలలో కొనసాగుతున్న చిల్డ్రన్ పార్కుల పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ వయోవృద్ధులు, చిన్నపిల్లల కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన చిల్డ్రన్ పార్కుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల మున్సిపాలిటీలో చేపట్టిన పార్కుల పనులను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వయోవృద్ధుల కొరకు వాకింగ్ ట్రాక్, చిన్నపిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ రకాల ఆట వస్తువులను ఏర్పాటు చేసి మానసికోల్లాసం కలిగించేలా పార్కులను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,



తహసిల్దార్ భోజన్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణిలో కృష్ణాష్టమి వేడుకలు



రామగిరి,సెప్టెంబట్ 07 మనం న్యూస్ : రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేని టాలెంట్ స్కూలో లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను సాయిబాబా గుడి ఆవరణలో గల శ్రీ రామ సాయి కళ్యాణ మండపం నందు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర స్పాడెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి,ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్,బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్‌బాబు,అనిల్ కుమార్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కారుణ్యానియామకాలు పత్రాల అందజేత



రామగిరి,సెప్టెంబర్ 07 మనం న్యూస్ : రామగుండం-3,ఏపిఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఆన్ ఫిట్ అయిన,మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్‌లకు 5గురికి కారుణ్య నియామకాల పత్రాలను గురువారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-3 జిఎం ఎన్.సుధాకర్‌రావు,ఏపిఏ జీఎం కే.వెంకటేశ్వర్లు అందజేశారు. జీఎంలు మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని,పని ప్రదేశంలో ఎల్లప్పుడు రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,అందరూ కూడా మంచిగా చదువుకున్న వారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పనిచేర్చుకొని,కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి మీరు,మీ కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికె ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య, అధికారుల సంఘం ప్రతినిధి వి.సునీల్ ప్రసాద్, ఎస్వో టు జిఎం జి.రఘుపతి,పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి,సీనియర్ సెక్యూరిటి అధికారి ఇ.లక్ష్మి నారాయణ,సీనియర్ పి.వో పి రాజేశం,జిఎం కమిటి సభ్యుడు పెర్కారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చిగురుమామిడి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): మండలంలోని గాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు గోపికలు, గోప బాలురు, రాధా కృష్ణులుగా వేషధారణలతో నృత్యాలు చేశారు. జై కృష్ణ నినాదాలతో పాఠశాల పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం వలన పిల్లలకు మన ఆచార సంప్రదాయాలను మన సంస్కృతి గురించి తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.జ్యోతి, కె.ప్రేమలత, ఆర్.ఉపేందర్, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధల మధ్య శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



హుజురాబాద్ రూరల్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, నవక లశస్తపన, తదనంతరం విష్ణు సహస్రనామాలు, తిరుప్పావై పఠించారు. సాయంత్రం ఆలయంలోని వేణుగోపాలస్వామి విగ్రహానికి విశేష అలంకరణ నిర్వహించారు. పలువురు చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక, యశోద వేషధారులతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీతారా మచంద్ర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ ఆచార్యులు, శ్రీ కృష్ణ మందిర్ పూజారులు శ్రీకాంత్ ఆ చార్యులు, కందాల రామాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వేజ్ బోర్డ్ ఏరియర్స్,

# లాభాల వాట చెల్లింపులో జాప్యం

## ఎఐటియుసి నాయకులు శంకర్



నస్పూర్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే సింగరేణి కార్మికులకు వేజ్ బోర్డ్ ఏరియర్స్, లాభాల వాట చెల్లింపులో జాప్యం జరుగుతుందని ఎఐటియుసి నాయకులు కలవేని శంకర్ తెలిపారు. గురువారం శ్రీరాంపూర్ జీఎం ఆఫీసు వద్ద వేజ్ బోర్డ్ ఏరియర్స్ మొత్తాన్ని ఒకే దఫా చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలకోట్ల లాభాల్లో సింగరేణి సంస్థ ఉందని ప్రకటించిన యాజమాన్యం నేడు ఏరియర్స్ చెల్లింపుల కొరకు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుందని, బ్యాంకు అప్పు ఇస్తే ఏరియర్స్ ఇచ్చే ఆలోచనలో ఉందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి 29 వేల కోట్ల రూపాయల బకాయిలు ఉందని యాజమాన్యం వాటిని వెంటనే వసూలు చేయకుండా బ్యాంకుల చుట్టూ తిరగవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. యాజమాన్యం చిత్తశుద్ధితో కార్మికులకు రావలసిన ఎరియర్స్ మొత్తాన్ని ఒకే దఫా, లాభాలవాట 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వీరభద్రయ్య, సమ్మయ్య, బాజీ సైదా, సిపిఐ నాయకులుశంకర్, రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, కొట్టే కిషన్ రావు, కొమురయ్య, జోగుల మల్లయ్య, రాజేశ్వరరావు , మారపల్లి సారయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, సన్నీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



జమ్మికుంట, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శ్రీసరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు చూపరులను ఎంతో ఆకర్షించాయి. 25 మంది విద్యార్థులు కృష్ణులు వేషధారణలో, 30 మంది గోపికల వేషధారణలో పాల్గొని నృత్యాలు చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం కోలహాలంగా నిర్వహించారు. పిల్లలు కోలాటం, యోగ చాప్ ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి శ్రీ కృష్ణాష్టమి గురించి మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, పాఠశాల ప్రధానాచార్య గుడికందుల సుదర్శన్, ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శ్రీలం శ్రీనివాస్, సమితి సభ్యులు కేతిపల్లి మాధవరెడ్డి, ఆచార్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిసి సింహగర్జనను విజయవంతం చేయాలి

### బిసి సంక్షేమ సంఘం నాయకులు

చిగురుమామిడి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): ఈ నెల 10వ తేదీన హైదరాబాదులో జరుగనున్న బిసి సింహ గర్జనను విజయవంతం చేయాలని సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాజుకుమార్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రకాష్, రవీందర్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసిలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి పోతున్నారన్నారు. చట్టసభల్లో బీసీలకు దామాషా పద్ధతిలో దక్కాల్సిన వాటా దక్కడం లేదని, అందుకు సబ్బండ కులాలు ఐక్య పోరాటం చేయాలన్నారు. రాష్ట్రంలోని





వివిధ పార్టీల్లో బీసీలకు సీట్లు ఇచ్చేవిధంగా సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం బిసి సింహగర్జన గోడపత్రికను ఆవిష్కరించారు. గీకురు రవీందర్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు పలువురు బీసీ సంఘం నాయకులు హర్షం వెలిబుచ్చుతూ, శాలువాతో ఆయనను సన్మానించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, నాయకులు నారోజు రాకేష్ , ఎంఎస్ ఆనంద్, బుర్ర శ్రీనివాస్, చేల్పూరి విష్ణమాచారి, కుల సంఘాల అధ్యక్షులు తాళ్ల పెల్లి తిరుపతి, కంది శంకర్, అల్లేపు సంపత్, నిలుగొండ బిక్షపతి, ఉప సర్పంచ్ తోట సతీష్, మోర ప్రవీణ్, కంది నాగరాజు, చెరుకు సంజీవ్, జక్కుల బాబు, ముంజ ప్రకాష్, కూన కిట్టు,గట్టు ప్రశాంత్, కొత్తూరు రమేష్, చెప్యాల సంతోష్, బొమ్మగాని వెంకటేష్, ఎ.బి.చారి, బొల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ధర్మశాస్త్ర గోశాల ఆధ్వర్యంలో కృష్ణష్టమి వేడుకలు

సుల్తానాబాద్,సెప్టెంబర్ 07 మనం న్యూస్ : శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా గురువారం శ్రీ ధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య ఆధ్వర్యంలో సుల్తానాబాద పట్టణంలోని మున్సిపల్ చౌరస్తాలో కృష్ణాష్టమి ఉట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునిత రమేష్ శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సిఊ జగదీష్ రిబ్బన్ క ట్ చేసి ఉట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యం సునీత మాట్లాడుతూ కృష్ణం వందే జగద్గురుం అంటూ పరమాత్ముడైన శ్రీకృష్ణుని బోధనలు భగవద్గీతలోని సందేశం గొప్పదని అన్నారు. శ్రీ కృష్ణుని లీలలు,భక్తిభావాన్ని పెంపొందించడానికి శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేసేలా ఉట్టి వేడుకలు నిర్వహించిన ధర్మశాల గోశాల ఫౌండేషన్ ను అభినందించారు. శ్రీకృష్ణుడు గోపికల వేషాదారులతో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఐల రమేష్,ఎస్ఐ విజేందర్,గోశాల ప్రధాన కార్యదర్శి నూక రాందాస్,ఆలూరి శ్రీనివాసరావు,స్థానిక నాయకులు పారుపల్లి గుణవతి, గాజుల రాజమల్లు,కూకట్ల గోపి,తుమ్మరాజ్‌కుమార్,మొల్లూరి అంజయ్య గౌడ్ ,ఫకీర్‌యాదవ్,యువకులు,మహిళలు,పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## లిటిల్ స్టార్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్ ): స్థానిక లిటిల్ స్టార్ గ్రామర్ స్కూల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణతో విశేషంగా అలరించారు. వేడుకల సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంతపురి కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు శ్రీకృష్ణుని గొప్పతనం గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మహమ్మద్ హమీద్, మినుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

### ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న

# మల్టీప్లెక్స్ థియేటర్

**- ప్రజలకు మొట్టమొదటిసారిగా ఆహ్లాదాన్ని అందించేందుకే మల్టీప్లెక్స్ నిర్మాణం**

**- సరికొత్త డాల్బీ సౌండ్ సిస్టంతో రూపొందిస్తున్న యజమాన్యం**




సుల్తానాబాద్,సెప్టెంబర్ 07 మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో అతిత్వరలో గట్టెపల్లి వెళ్ళు రోడ్డులో ప్రక్క గల ఆహ్వాదకరమైన వాతావరణంలో అన్ని అత్యాధునికి సౌకర్యాలతో నిర్మాణం చేపడుతున్న మల్టీప్లెక్స్‌థియేటర్ త్వరలోనే ప్రారంభానికి సిద్ధంగా ఉంది. యాజమాన్యం క్షేత్రస్థాయిలో ప్రారంభం చేయాలని నిర్మాణ పనులు చకాచకా జరిపిస్తున్నారు.మొట్టమొదటిసారిగా సుల్తానాబాద్ మున్సిపల్ లో నిర్మాణం జరుగనున్న మల్టీప్లెక్స్ థియేటర్ల్ మూడు ఆడిటోరియాలతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన సీటింగ్ వ్యవస్థను పాటు ఏసీలు అమర్చారు. అంతేకాకుండా ఎక్కడ లేనివిధంగా అధునాతనమైన ప్రతి ఆడిటోరియంలో సరికొత్త డాల్బీ సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేయనున్నారు. స్పెసిఫికెషన్కు సంబంధించి రూపొందించిన మల్టీప్లెక్స్‌లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహన పార్కింగ్ తో పాటు ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు మల్టీప్లెక్స్ యాజమాన్యం తెలిపారు. తాలూకా కేంద్రమైన సుల్తానాబాద్ దాదాపు పెద్దపల్లి నియోజకవర్గంలోని మండలాలకు చెందిన ప్రజలు వివిధ అవసరాల రీత్యా సుల్తానాబాద్ కు వచ్చి వెళ్లుంటారు. వారికి వివిధ పనుల నిమిత్తం వచ్చి అలసట తీర్చుకుందాం అంటే గతంలో ఉన్నటువంటి విజయ సినిమా టాకీస్ మూతపడడంతో సినిమా హాలుకు వెళ్లే పరిస్థితి ప్రజలకు లేకుండా పోయింది. నేడు సుల్తానాబాద్ మున్సిపల్‌గా రూపాంతరం చెంది దిన దిన అభివృద్ధి చెందుతున్న సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న మల్టీప్లెక్స్ తో ప్రజలకు ఆహ్లాదకరాన్ని పంచి పెట్టడమే కాకుండా ఒక విధమైనటువంటి ప్రత్యేకతను సంతరించుకుందని పలువురు ప్రజలు తమ ఆశాభావాలను వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి మల్టీప్లెక్స్‌ను ప్రజల అందుబాటులోకి అతి త్వరలోనే ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు మల్టీప్లెక్స్ యాజమాన్యం తెలియజేస్తున్నారు. కాగా అంచలంచలుగా అభివృద్ధి చెందుతున్న సుల్తానాబాద్ మల్టీప్లెక్స్ నిర్మాణంలో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి చిట్యాల ఐలమ్మ



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నామని బిసి సంఘాల సమన్వ యకర్త బిజిగిరి నవీన్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 10న నగరంలోని కలెక్టరేట్ రోడ్డులో ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద జరిగే వర్ధంతి కార్యక్రమం విజయవంతం చే యాలని కోరారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఏళ్ల తరబడి కొన సాగిన తెలంగాణ పోరాటంలో చాకలి ఐలమ్మ పేరు వినని రోజు, ఉద్యమం లేదన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితో పలు వి ధాలుగా ఉద్యమాన్ని నిర్వహించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించు కున్నామని నవీన్‌కుమార్ గుర్తు చేశారు. పోరాడి సాధించు కున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వమే వర్ధంతి, జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ వర్ధంతి సభకు జిల్లా నుండి ప్రజా ప్రతినిధులు, ప్రజలు, కుల, మహిళ, విద్యార్థి ,యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## న్యాయస్థానం ముందు బండి సంజయ్ ఎందుకు హాజరుకావడం లేదు..?

### గంగుల, బండిల మధ్య చీకటి ఒప్పందమే కారణమా..?

### వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కె.నగేష్



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): 2018లో జరిగిన ఎన్నికల సందర్భంగా గంగుల కమలాకర్ తప్పుడు అఫిడవిట్లు సమర్పించారని కేసు దాఖలు చేసిన ఎంపి బండి సంజయ్ కేసు విచారణకు ఎందుకు హాజరుకావడం లేదని వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కె.నగేష్ ప్రశ్నించారు. గురువారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి గంగుల, ఎంపి బండి సంజయ్‌ల మధ్య కుదిరిన చీకటి ఒప్పందం కారణంగానే కేసును నీరుగార్చడానికే న్యాయస్థానం ఎదుట బండి హాజరుకావడం లేదని ఆరోపించారు. బాధ్యతగల ఎంపి పదవిలో ఉండి న్యాయస్థానం ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని హితవు పలికారు. గంగులతో ఎలాంటి ఒప్పందం లేని పక్షంలో బండి సంజయ్ ఈ నెల 29న జరుగనున్న విచారణ సందర్భంగా న్యాయస్థానంలో హాజరుకావాలని నగేష్ సవాల్ విసిరారు. ఈ సమావేశంలో వైఎస్సార్ టిపి నాయకులు ఎండి.ఆరిఫ్, సయ్యద్ అజారుద్దీన్, ఎండి.మీర్జా,ˇసయ్యద్ కాలిద్, శివరాత్రి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

# బోగస్ ఓట్ల నమోదుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



బోధన్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): బోధన్ నియోజకవర్గంలో బోగస్ ఓట్ల నమోదు తీరు అసాధారణ రీతిలో జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి తర్వాత బోగస్ ఓట్ల నమోదులో బోధన్ నియోజకవర్గం రెండవ స్థానంలో నిలిచిందని స్వయంగా అధికారులే వెల్లడించడం విడ్డూరంగా ఉందన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో పిసిసి ప్రతినిధి గంగా శంకర్, పట్టణ అధ్యక్షులు పాషా మాట్లాడుతూ నియోజకవర్గంతో సంబంధంలేని వ్యక్తుల పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయడం వల్ల ఎన్నికలలో గెలవాలని అధికార పార్టీ కుట్ర పన్నుతుందని ఆరోపించారు. నియోజకవర్గంలో నివాసం లేని పక్క రాష్ట్రానికి చెందిన వ్యక్తులను ఓటర్లుగా నమోదు చేయడం వల్ల నిజమైన ఓటర్లకు తీవ్రనష్టం జరుగురుతుందన్నారు. బూత్ ల వారిగా ఆచన్ పల్లి, శక్కర్ నగర్ ప్రాంతాలలో 80వ బూత్ నుండి 100వ బూత్ వరకు ప్రతి బూత్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్ల నమోదు జరిగిందని తెలిపారు. నకిలీ ఓట్ల నమోదువల్ల ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందుకోవడంలో స్థానిక ఓటర్లు నష్టపోతారని, అధికారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి స్థానికంగా నివాసంలేని నకిలీ ఓటర్ల పేర్లను జాబితా నుండి వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు చేపట్టని పక్షంలో,అవసరమైతే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, మండల ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ గౌడ్, ఖండ్గావ్ సర్పంచ్ లాలు, సాలూర మండల ప్రెసిడెంట్ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతరావు బిహారీ, నాయకులు బడు, ఇనాయత్, జహీర్, రిజ్వాన్, భద్ర రావు, విష్ణువర్ధన్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



## జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తకు సన్మానం



బోధన్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా, ఆయనతో కలిసి పాదయాత్రలో పదహారు రోజులు పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ ఇనాయత్‌ను గురువారం ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ గంగాశంకర్, పట్టణ అధ్యక్షులు పాషా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, బోధన్ మండల ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ గౌడ్, ఖండ్గావ్ సర్పంచ్ లాలు, సాలూర మండల ప్రెసిడెంట్, రవి, వర్కింగ్ ప్రెసిడెంట్, హనుమంతరావు బిహారీ, నాయకులు బడు, ఇనాయత్, జహీర్, రిజ్వాన్, భద్రరావు, విష్ణువర్ధన్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మైసమ్మ, పోచమ్మ ఆలయ వార్షికోత్సవాలు

### హాజరైన శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపికిషన్



బోధన్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): బోధన్ పట్టణంలోని మర్రి మైసమ్మ ఆలయ ఆరవ వార్షికోత్సవం, పాన్ గల్లీ పోచమ్మ ఆలయ 16వ వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపికిషన్ వేడుకల్లో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివసేన పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, నాయకులు పాండవుల భూమన్న, ప్రితం గౌడ్, శ్రీను, రాజు, చింతాకుల లోకేష్ గౌడ్, కాస్ప లింగం తదితరులు పాల్గొన్నారు.




## అలయన్స్ బెస్ట్ టీచర్స్ అవార్డుల ప్రదానం

తిమ్మాపూర్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): స్వదేశీ సేవా దిగ్గజం అసోసియేషన్ అఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి లోని మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మానసిక వికలాంగుల పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ బాధ్యులు మాట్లాడుతూ అన్ని అవయవాలు బాగున్న పిల్లలకు, విద్యార్థులకు బోధించడమే ఎంతో కష్టతరంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో, ఎంతోమంది మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు చదువును అంకిత భావంతో భోదిస్తున్న ఉపాధ్యాయులను ఈ సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించినట్లు తెలిపారు. వారిని అలయన్స్ 2023 బెస్ట్ టీచర్ అవార్డ్‌లకు ఎంపిక చేసి ప్రదానం చేసినట్లు ఆలయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఆలయన్స్ అంతర్జాతీయ కమిటీ చైర్మన్ డా ఎలగందుల శ్రీనివాస్, పూర్వపు సౌత్ ఇండియా చైర్మన్ కోల అన్నా రెడ్డి, జిల్లా గవర్నర్ గాలిపల్లి నాగేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ కరీంనగర్ ప్రావిన్స్ 137-ఏ ఆధ్వర్యంలో పాఠశాల ట్రస్టీ సముద్రాల జనార్ధన్ రావు, విద్యాసాగర్ రెడ్డి, రేణుక, సంజన, నాజియా, అశ్విని, వంశీ, పాఠశాల ప్రిన్సిపాల్ రోజాదేవి, ఏఓ బాలరాజు, ఉపాధ్యాయులు, ఆయాలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర



భీంగల్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం ముచ్కూర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ కుంట రమేష్, డిసిసి కార్యదర్శి భోజ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ నరసయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అనంతరావు, బీసీ సెల్ అధ్యక్షులు కోరాడి రాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు చిన్నారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముసవీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవినాష్,యూత్ కాంగ్రెస్ చరణ్,వాకా మహేష్, అక్షయ్,మహేష్,నాయకులు పల్లె శేఖర్,లింబాద్రి,రాములు నాయక్,రంజిత్, సుంకరి సురేష్, రాజు, రమేష్,రవి, భాస్కర్, నితీష్, సుదర్శన్, లింబన్న, దావుద్, జాన్సన్, మల్లేష్, క్రాంతి ,రమేష్,విక్రమ్,ప్రశాంత్,శ్రావణ్,అజయ్,ఆకాష్,రవీందర్,సంతోష్,మీరజ్,జుబేర్,ధనుష్,అక్షయ్ వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



కొత్తపల్లి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ కింద స్థానిక 5వ వార్డులో 16 లక్షల రూపాయల వ్యయంతో, 3 వ వార్డులో 10 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు, కాంట్రాక్టర్‌లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.